RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 55 | మంగళవారం 23 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## 30 నెలల్లో వినాశనం..

- చీకటిని చూస్తేనే వెలుగుకు విలువ
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభం
- పంటల కొనుగోలు విషయంలో డ్రామాలు
- రాష్ట్రామంతటా గులాబీ జెండా రెపరెపలే
- 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు...
- సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద
- ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం
- మాజీ మంత్రి కేటీఆర్

2లో

బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను చూసుకుంటే... కాంగ్రెస్ నేతలు పెద్దలను చూసుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు.



2 లో..

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ..

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఈరోజు (సోమవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి తెలిపారు రేవంత్‌రెడ్డి. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం.

**తెలంగాణ అభివృద్ధిపై కీలక చర్చలు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం**



## బ్రిటన్ ప్రధాని పదవికి రాజీనామా ప్రకటించిన కీర్ స్టార్మర్

యూకేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని పదవి నుంచి తాను తప్పుకుంటున్నట్టు కీర్ స్టార్మర్ ప్రకటించారు. లేబర్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి కూడా తప్పుకుంటున్నానని పేర్కొన్నారు. రాజీనామా కోసం పార్టీ నుంచి ఒత్తిడి పెరగడంతో కీర్ స్టార్మర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

2



## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. వర్చువల్‌గా కోర్టుకు అల్లు అర్జున్ హాజరు

### తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్(=ఖా), తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు.

2





### భూపాలపల్లిలో దారుణం.. టిప్పర్ ఢీకొట్టడంతో ఆర్టీవో మృతి

వార్త 2లో

### సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



2

సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపిం చారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు.

### దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ టూరిజం శాఖ

చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈరోజు(సోమవారం) ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరిలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు.

2



### కేటీఆర్ సినిమా డైలాగులు మానుకోవాలి.. ప్రజల కోణంలో మాట్లాడాలి: ఎంపీ చామల

2

తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఓ విజన్‌తో ముందుకెళ్తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో విద్య, వైద్యం, రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో పోతున్నారని వ్యాఖ్యానించారు.



# 30 నెలల్లో వినాశనం..

## చీకటిని చూస్తేనే వెలుగుకు విలువ
## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభం
## పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు
## రాష్ట్రామంతటా గులాబీ జెండా రెపరెపలే
## 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు...
## సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద
## ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం
## మాజీ మంత్రి కేటీఆర్

హనుమకొండ, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను చూసుకుంటే... కాంగ్రెస్ నేతలు పెద్దలను చూసుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రామంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# బ్రిటన్ ప్రధాని పదవికి రాజీనామా ప్రకటించిన కీర్ స్టార్మర్

ఇంటర్నెట్ డెస్క్:అన్వేషనేత్రం ప్రతినిధి

యూకేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని పదవి నుంచి తాను తప్పుకుంటున్నట్టు కీర్ స్టార్మర్ ప్రకటించారు. లేబర్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి కూడా తప్పుకుంటున్నానని పేర్కొన్నారు. రాజీనామా కోసం పార్టీ నుంచి ఒత్తిడి పెరగడంతో కీర్ స్టార్మర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.స్టార్మర్ నాయకత్వంపై లేబర్ పార్టీలో కొంత కాలంగా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆయన సారథ్యంలో ప్రభుత్వ పాప్యులారిటీ తగ్గుతోందన్న ఆందోళన పార్టీ వర్గాల్లో నెలకొంది. ప్రజాసేవలను మెరుగు పరుస్తానంటూ కీర్ స్టార్మర్ 2024లో ప్రధాని బాధ్యతలు చేపట్టారు. జీవన వ్యయాలు తగ్గిస్తానని ప్రజలకు మాటిచ్చి గద్దెనెక్కారు. ఆర్థిక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానన్నారు. అయితే, హామీల మేరకు ఫలితాలు లేకపోవడంతో ప్రజల్లో విముఖత పెరగడంపై లేబర్ పార్టీలో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఈ నేపథ్యంలో లేబర్ పార్టీకి చెందిన మరో నేత ఆండీ బర్న్‌హామ్ రూపంలో కీర్ స్టార్మర్ నాయకత్వానికి సవాలు ఎదురైంది. గతంలో గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా ఉన్న ఆయన కీర్ స్టార్మర్‌పై ఇటీవల కాలంలో తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలో ఘన విజయం సాధించారు. స్టార్మర్ నాయకత్వానికి సవాలు విసురుతూ పార్లమెంటులో కాలుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో స్టార్మర్ తప్పుకోవాలన్న ఒత్తిడి పార్టీలో పెరగడంతో ఆయన రాజీనామాను ప్రకటించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.లేబర్ పార్టీతో పాటు కన్జర్వేటివ్ పార్టీపై కూడా యూకే ప్రజల్లో విముఖత వ్యక్తం అవుతోందని స్థానిక మీడియా చెబుతోంది. దీంతో, రైజింగ్ రీఫార్మ్ పార్టీ, గ్రీన్ పార్టీ వంటి ప్రత్యామ్నాయాలకు ప్రజాదరణ అంతకంతకూ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తమ పట్టును నిలుపుకునేందుకు అధికార లేబర్ పార్టీ దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ప్రధాని కీర్ స్టార్మర్ తప్పుకోవాల్సి వచ్చిందని అక్కడి విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. వర్చువల్‌గా కోర్టుకు అల్లు అర్జున్ హాజరు

హైదరాబాద్,

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నాంపల్లి కోర్టు విచారణకు హీరో అల్లు అర్జున్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు నాంపల్లి కోర్టు అనుమతివ్వడంతో ముంబై నుంచి వర్చువల్‌గా అల్లు అర్జున్ అటెండ్ అయ్యారు. ఈ కేసులో మిగిలిన నిందితులు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ 11 గా పోలీసులు చేర్చిన విషయం తెలిసిందే. ఈరోజు(సోమవారం) ఉదయం సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ వ్యక్తిగతంగా కోర్టు ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది.సినిమా షూటింగ్‌ల కారణంగా అర్జున్ ముంబైలో ఉన్నారని, అక్కడి నుంచి వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన తరఫున న్యాయవాది మెమో దాఖలు చేయగా.. అందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో ఈరోజు మధ్యాహ్నం నాంపల్లి కోర్టు ముందు అల్లు అర్జున్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా హాజరయ్యారు. దీన్ని కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసు తదుపరి విచారణను నాంపల్లి కోర్టు జులై 6కు వాయిదా వేసింది. ఆరోజు కూడా కోర్టుకు అల్లు అర్జున్ వ్యక్తిగతంగా హాజరుకానున్నారా లేక వర్చువల్‌గానే అటెండ్ అవుతారా అనేది చూడాల్సి ఉంది.



# కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ..

## తెలంగాణ అభివృద్ధిపై కీలక చర్చలు
## రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు
## యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఈరోజు (సోమవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి తెలిపారు రేవంత్‌రెడ్డి. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివి ధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమార్వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని కోరారు ముఖ్యమంత్రి. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు సీఎం. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.



# తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్(=ఖా), తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఉత్తమ్ సూచించారు. కృష్ణా పరివాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హనుమకొండ,

సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారుప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళుతున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# భూపాలపల్లిలో దారుణం.. టిప్పర్ ఢీకొట్టడంతో ఆర్టీవో మృతి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా,

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం చెల్పూరులో వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో ఆర్టీవో వెంకన్నపై లారీ దూసుకెళ్లడంతో మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

ఏం జరిగిందంటే.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చెల్పూరులోని ఆర్టీవో కార్యాలయం ఎదుట ఆర్టీవో వెంకన్న వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో తాడిచర్లలోని ఎంఏఆర్ఎల్‌కు సంబంధించిన టిప్పర్‌ను ఆపే ప్రయత్నం చేయగా, డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని ముందుకు నడిపాడు. దీంతో టిప్పర్ నేరుగా వెంకన్నను ఢీకొట్టి, ఆయనపై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకన్నను స్థానికులు, సహచరులు వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆస్పత్రికి చేరుకునేలోపే ఆయన మృతి చెందారు. ఈ టిప్పర్ ఓనర్ పెద్దపల్లి ఏరియాకి చెందిన ఖలీల్‌ఖాన్‌గా పోలీసులు గుర్తించారు.

# ఎమ్మెల్యే సహకారంతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తా.....

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య........
విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు.......





ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని కోదాడ 34 వార్డ్ కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండు అన్నారు. సోమవారం వార్డులోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నుంచి మంజూరైన పాఠ్యపుస్తకాలను వార్డు పెద్దలతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. సరైన మౌలిక వసతులు లేకపోవడం, పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడంతో వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా, వెంకటరత్నం బాబు ల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాసరావు, కాంపటి పుల్లయ్య, గుండె పంగు రమేష్, చీమ శ్రీనివాసరావు, కుడుముల లక్ష్మీనారాయణ,తిరుప్ ఎర్పుల, కర్ర శివా, కుడుముల రాంబాబు, కాంపాటి శివాజీ, ఎర్పుల శ్రావణ్, కుడుమల శ్రీనివాసరావు, కుడుముల తిరపయ్య, కుడుముల వంశీ, పంది పవన్, పంది శంకర్, కర్ల రాహుల్, కుడుముల కళావతి, కలకొండ సైదామ్మ తదితరులు పాల్గొన్నారు.....

## నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సూర్యచంద్రర్ రావు గారి ప్రమాణ స్వీకార కార్యమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు



నకిరేకల్ పట్టణంలోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సూర్యచంద్రర్ రావు గారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సూర్యచంద్రర్ రావు గారికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

సేవా కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు

ప్రజా సేవలో లయన్స్ క్లబ్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని ఎమ్మెల్యే గారు తెలిపారు. వైద్య, విద్య, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో క్లబ్ మరింత ముందుకు రావాలని సూచించారు. సమాజ సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.







ఈరోజు కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొరివి అరుణ్ కుమార్ గారి గారి సోదరుడు ప్రదీప్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులు ఇద్దరినీ ఆశీర్వదించిన
మీ
మందుల సూర్య కిరణ్ గారు
స్టేట్ వైస్ చైర్మన్
టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్

ఇటీవలే నూతనంగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా ఎన్నికైన క్యారగారి శ్రీధర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు,మైత్రి ఆనంద్ గారు,వినోద్ కుమార్,పవన్ కుమార్,మైపాల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు...



# ఫణిగిరి సమగ్రాభివృద్ధికి రూ.5 కోట్లు

## ఫణిగిరి, గాజులబండ బౌద్ధ కట్టడాల పరిరక్షణ పనులకు మంత్రి జూపల్లి శంకుస్థాపన

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 22 (అన్వేషనేత్రం ):**

తెలంగాణలోని ప్రాచీన బౌద్ధ వారసత్వ సంపద పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, క్రీడా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఫణిగిరి,



గాజులబండ బౌద్దా క్షేత్రాల్లో పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ జెన్‌కో (వైటీపీఎస్) సీఎస్ఆర్ నిధులతో ఫణిగిరి బౌద్ధ కట్టడాల పరిరక్షణకు రూ.1.60 కోట్లు, గాజులబండ కట్టడాల సంరక్షణకు రూ.23 లక్షలు నిధులు మంజూరు చేశారు. ముందుగా మంత్రి ఫణిగిరిలో పురావస్తు శాఖ వారి తవ్వకాలలో లభించిన బౌద్ధ కళాఖండాల అవశేషాలకు సంబంధించిన మ్యూజియంని సందర్శించి ఆసక్తిగా తిలకించారు. తదుపరి ఏర్పాటు చేసిన

సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఫణిగిరి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన బౌద్ధ వారసత్వ కేంద్రాల్లో ఒకటని పేర్కొన్నారు. బౌద్ధల యొక్క ధర్మం, శాంతి, అహింస, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిందని, బుద్ధుడు 29 సంవత్సరాల వయస్సులో రాజ సౌఖ్యాలు





వదిలేసి దేశసంచారం చేస్తూ ప్రజలకు జ్ఞానోపదేశాలు చేశారని, మన కోరికలను అదుపులో ఉంచుకుంటే మనసు ప్రశాంతతగా ఉంటుందని, నేను, నాది అనే వాటిని వదిలివేసి మనం, మనది అనుకున్నప్పుడు బాధలు ఉండవని మన ఆలోచన విధానాలే మన కోరికలకు మూలమని బోధించిన బుద్ధుని బోధనలు మరువ వద్దని అన్నారు. ప్రజలు కూడా లేనిపోని ఆడంబరాలకు పోయి ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోవద్దని మంత్రి అన్నారు. చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక, పురావస్తు, వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బౌద్ధ పర్యాటక పటంలో తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తామని

ఫణిగిరి, గాజులబండ వంటి బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి ద్వారా తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. తవ్వకాలలో వెలుగులోకి వచ్చిన శిల్పాలు, శాసనాలు, నాణేలు తెలంగాణ చరిత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ఇది బుద్ధుడు నడయాడిన పవిత్ర నేలని, దీనిని





ఇంకా అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనందరి మీద ఉన్నదని ప్రభుత్వం నుండి ఇంకా నిధులు మంజూరు చేసి మెయిన్ రోడ్డు నుండి ఫణిగిరి గుట్ట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరగా, ఎమ్మెల్యే విజ్ఞప్తి పై వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఫణిగిరి బౌద్ధ క్షేత్ర సమగ్ర అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ప్రధాన రహదారి నుంచి క్షేత్రానికి చేరుకునే డబుల్ రోడ్డు నిర్మాణం, కొండపైకి వెళ్లే

మెట్లదారి నిర్మాణం, టాయిలెట్స్, పర్యాటక మౌలిక సదుపాయాల కల్పన, సందర్శకుల వసతుల మెరుగుదల చేపట్టనున్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఫణిగిరి చరిత్ర ఎంతో గొప్పదని, అలాంటి చరిత్రను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఇలాంటి బౌద్ధ కట్టడాలు మన జిల్లాలో ఉండటం మన జిల్లాకు గర్వకారణం అని భవిష్యత్తులో సూర్యాపేట జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఫణిగిరి క్షేత్రం దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, డిప్యూటీ డైరెక్టర్లు పగడం నాగరాజు, నర్సింగ్ నాయక్, ఓఎస్డీ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగలక్ష్మి, మల్లు నాయక్, ఫణిగిరి, గాజులబండ గ్రామాల సర్పంచులు ఎర్ర సావిత్రి, వంగూరు దామోదర్ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గంలో గల శ్రీ మైసగండి మైసమ్మ దేవాలయం లో మైసమ్మ దేవతని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు వారితో పాటు వీవీజ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ గారు మరియు యువ నాయకులు చింతపట్ల పవన్ కుమార్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో 'మారుతి సుజుకి విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్' ఆవిష్కరణ

**నల్లగొండ, జూన్ 22 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్గొండలోని అధీకృత మారుతి సుజుకి అరేనా డీలర్ పవన్ మోటార్స్ ఆధ్వర్యంలో సోమవారం సరికొత్త 'మారుతి సుజుకి విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్' కారు ఘనంగా ఆవిష్కరించబడింది.
ఈ కార్యక్రమానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు. ఆధునిక సాంకేతికత, ఆకర్షణీయమైన రూపకల్పనతో కొత్త వాహనాలు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు.
పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, సరికొత్త విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్‌ను నల్గొండకు తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. ఈ మోడల్‌కు అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు ఉన్నాయని, తక్కువ కాలంలోనే భారీ అమ్మకాలు సాధించిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ వాహనానికి 2026 సంవత్సరానికి 'ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించిందని తెలిపారు. 'ఎడ్జ్ ఎడిషన్' ప్రత్యేకతల్లో బ్లాక్డ్-అవుట్ డిజైన్ థీమ్, నలుపు రంగు క్లాడింగ్, సిల్వర్ స్కిడ్ ప్లేట్, 17 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, డ్యూయల్-టోన్ బాడీ కలర్, ఏరో డిజైన్ ఎలిమెంట్లు, షార్క్ ఫిన్ యాంటెన్నా, రూఫ్ రైల్స్, రియర్ స్పాయిలర్ వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. వినియోగదారుల కోసం ప్రత్యేక లాంచ్ ఆఫర్లు, టెస్ట్ డ్రైవ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల వినియోగదారులు నల్గొండ చెర్లపల్లి అద్దంకి బైపాస్ రోడ్డులోని పవన్ మోటార్స్ షోరూమ్‌ను సందర్శించి వాహనాన్ని బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు జానకి గుమ్మల మోహన్ రెడ్డి, బొజ్జ శంకరయ్య, దొడ్డి రమేష్, పేరిక స్వాతి వినాయక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. పవన్ మోటార్స్ సీనియర్ అధికారులు సీసీవో కందల రవి రెడ్డి, జీఎం నాగమణి, పలువురు వినియోగదారులు హాజరయ్యారు.





## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు..



**నల్లగొండ, జూన్ 22 (అన్వేషణేత్రం):**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్కూలు సందర్శించి బొట్టుగూడలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, వృత్తి విద్యా కళాశాలలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు అవకాశాలు కల్పించే లక్ష్యంతో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల నైపుణ్యాల వృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు
మనసున్న మహారాజు, పేదల పెన్నిధి, మాట ఇస్తే మడమ తిప్పని నైజం, బాబా సాహెబ్






అంబేద్కర్ బాటసారి, అవినీతి లేని రాజకీయంలో అగ్రస్థానం నిలిచిన యోధుడు, అతిపిన్న వయసులో
తమిళనాడు రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు
శ్రీ విజయ్ తలపతి గారికి
హృదయపూర్వక హార్ధిక జన్మదినోత్సవ శుభాకాంక్షలు
మీ
కట్టెబోయిన అనిల్ కుమార్
ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఢ హైకోర్టు న్యాయవాది
నాగార్జునసాగర్ నియోజకవర్గం

## మా నాన్న కట్టెబోయిన అంజయ్య??

అమ్మా పురిటి నొప్పులతో అల్వాల అడ్డరోడ్డు ఆంజనేయ గుడి దగ్గర పురోడుసుకుంది అని ఆ "అంజన్న అంశ, అనిల్ అని నామాకరణం చేసినావు"పెద్ద బాలసిచ్చ వరకే చదివిన నువ్వు మమ్ములనీ పెద్ద సదువులు చదవాలని కలలు కన్నావు సిన్నప్పుడే అచ్చరం విలువ చెప్పినావు బీదల బతుకులు అచ్చరం రాకనే వెనుకబడ్డాయి అని బాధపడ్డావుఎర్ర బస్సు బోర్డు సదివితేనే నీ కొడుకు పెద్ద సదువు చదివినంత మురిసిపోయినావు తెలియక పదో తరగతి తప్పితే, మేము రెక్కల కష్టం చేసేది మీ సదువుకోసమే బిడ్డ, పెద్దోడివి నువ్వే పరీక్ష తప్పితే ఎట్లా కొడకా అని కండ్లల నీళ్ళు తెచ్చుకొని బాధపడ్డావు నీ కొడుకు ఇంటర్ లో టౌన్ ఫస్ట్ వచ్చిండు అని పొటో పేపర్ల వస్తే ఊరంత సూప్పించి మురిసి పోయానావు మాకు సదువు రాదు బిడ్డా నువ్వే పెద్దోడివి ఏమి సదవాలో తెలుసుకో చెల్లి తమ్ముడి కి నువ్వే మంచి చెడ్డ సూడాలని బాధ్యతని నేర్పినావు ఎర్ర జెండాని ఎత్తిన్నావు దొరలకి పట్టేలకి నేను కమ్యూనిస్ట్ బిడ్డాని అని బీదల పక్షాన ఎదురు తిరిగినావు కులం మతం లేదనావు,బీద వర్గాలతోనే సవాసం చేసినావు "అంజన్న అంటే సాయం జేసినావు"పెద్దోడ్ని అని సిన్నప్పుడు లేదు అని చెప్పకుండా నాకు కావాలిసింది కొని ఇచ్చినావు, ఎప్పటికైనా నా కొడుకు 'వకీల్ కావాలని బీదలకి అండగా ఉండాలని కలలు కన్నావు'అంతులేని ధైర్యాన్ని ఇచ్చినావు, అలసటలేని మనస్తత్వాన్ని పంచినావు, పోరాట పటిమని నేర్పినావు, అనుకుంటే లక్ష్యం సాధించే పట్టుదలని పురుడోసినావు 'నాన్న'??????????



నాకు జన్మనించిన మా నాన్న కట్టెబోయిన అంజయ్య కి ఫాథర్స్ డే శుభాకాంక్షలు
-ప్రేమతో....కట్టెబోయిన అనిల్ కుమార్

## కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీ మాకు వద్దు ప్రభుత్వ విప్ వేముల

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపాదిత అంభుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేయించేందుకు కృషి చేసి, ప్రజల ఆరోగ్యం, రైతుల భూములు, పర్యావరణ పరిరక్షణకు అండగా నిలిచిన గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు ఎవఎబశ్రీఖ ఎవవతీవంష్ట్రుఎ శ్రీ వేముల వీరేశం గారికి రామన్నపేట మండలం ప్రజల తరఫున హృదయపూర్వక అభినందనలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాప్రతినిధిగా మీ నిబద్ధతకు నిదర్శనం. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, రైతుల సంక్షేమం కోసం మీరు చేసిన కృషి ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుంది. "ప్రజల కోసం పోరాడే నాయకుడే నిజమైన నాయకుడు" అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వేముల వీరేశం గారికి మరోసారి రామన్నపేట మండలం ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పశ్చిమాసియాలో శాంతికి అవాంతరం




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు సమసిపోతాయనుకున్న తరుణంలో అమెరికాఇరాన్ మధ్య శుక్రవారం స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. దీంతో తాత్కాలిక కాల్పుల విరమణ భవిష్యత్తుపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా మధ్య పోరాటం ఉధృతం కావడం, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోవడంతో చర్చలకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని ఇరాన్ నిర్ణయించుకుంది. చర్చలను తిరిగి ప్రారంభించే ముందు లెబనాన్‌పై దాడులు ముగిసిపోతాయని హామీ కావాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. అమెరికా ఇరాన్ మధ్య జరిగిన అవగాహన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తోంది. అమెరికా ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు జరగడంతో ఇరాన్ నౌకల రాకపోకలపై విధించిన దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేయడం మంచి పరిణామం. ఇరాన్ అణుసామర్థ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం, ప్రాంతీయ దాడులను ఆపడం వంటి ట్రంప్ లక్షాలు పూర్తిగా సాధ్యం కాకపోయినప్పటికీ, ఆర్థిక సడలింపులు, ఇరాన్ పునర్నిర్మాణ నిధులు వంటి అంశాలు ఉండటం చర్చలకు కొత్త మలుపు ఇచ్చాయి. అమెరికా ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందం కుదరడం ప్రపంచానికి ఎన్నో పాఠాలు నేర్పింది. సైనిక బలంతో ఏకపక్షంగా ఆధిపత్యం చెలాయించడం కంటే ఇంధన సంక్షోభ నివారణ, దౌత్యచర్చలు, పరస్పర రాజీలే అంతర్జాతీయంగా సుస్థిరతను కాపాడతాయని ఈ ఒప్పందం నిరూపించింది. హర్మూజ్ జలసంధి మూతపడినప్పుడు ముడిచమురు కోసం ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, అత్యవసర నిల్వలను సిద్ధంగా ఉంచుకోవడం ఎంత అవసరమో ప్రపంచ దేశాలు గ్రహించాయి. అత్యంత ఆధునిక సైనిక సాంకేతికత ఉన్నప్పటికీ, ఇరాన్ వంటి దేశాలు తక్కువ ఖర్చుకలగిన డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించి దీర్ఘకాలికంగా ప్రపంచాన్ని ఇబ్బందులపాలు చేయగలవని ప్రపంచానికి అర్థమైంది. అమెరికా వంటి అగ్రరాజ్యాలు ఒంటెత్తుపోకడకు పోకుండా ప్రాంతీయ భాగస్వామ్య దేశాల సహకారం తీసుకోవాలని, మధ్యవర్తిత్వం, దౌత్యపరమైన చర్చలు తదితర ప్రయత్నాలను నమ్ముకుంటేనే ఎక్కువ ప్రయోజనం పొందగలవని స్పష్టమైంది. అమెరికా ఇరాన్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం ఒక్కటే సరిపోదు. ఒకపక్షంపై ఒత్తిడి తెచ్చి ఒప్పించే, భరోసా ఇచ్చే, నిబంధనలను నిర్ణయించే సత్తా ఉంటేనే సత్ఫలితాలు లభిస్తాయి. బుధవారం కాల్పుల విరమణ ఒప్పందం వెనుక కేవలం దౌత్యపరమైన శాంతి చర్చలే కాకుండా వ్యూహాత్మక ఒత్తిళ్లు ఉన్నాయి. దౌత్యవేత్తలు కేవలం శాంతి వచనాలతో చర్చలకు రాలేదు. ఇరాన్‌పై విధించిన ఆంక్షలు ఎత్తివేయడం, ఇరాన్ తీరాలపై అమెరికా నావికా దిగ్బంధనం తొలగించడం, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడం వంటివి ఈ ఒప్పందంలో ప్రధాన భూమిక పోషించాయి. రెడ్‌బుక్ రాజ్యాంగమా వర్ధిల్లు! ఇరాన్ పునర్నిర్మాణానికి అమెరికా అందించే 300 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రతిపాదన ఈ ఒప్పందంలో ముఖ్యమైంది. దౌత్యవేత్తలు ఇరు వర్గాలు ఒత్తిడికి గురికాకుండా ఆర్భాటంగా ప్రకటనలు చేయకుండా, చర్చల సమాచారం బహిర్గతం కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఒప్పందం అంతర్జాతీయ దౌత్యంలో ఒక కొత్త మార్పును సూచిస్తుంది. ఇది అంతిమ గొప్ప ఒప్పందం కాదు. కానీ ఓ తాత్కాలిక అవగాహన. ఇది అరవై రోజుల చర్చలకు అవకాశం కల్పించింది. అయితే ఇందులో పరిష్కారం కాని అనేక ప్రశ్నలు కనిపిస్తున్నాయి. అసలు యుద్ధానికి మూల కారణమైన ఇరాన్ వద్ద ఉన్న సుమారు 440 కిలోల అధిక సుసంపన్నమైన (60%) యురేనియం సంగతి ఏమైంది? స్తంభించిన ఇరాన్ ఆస్తులు ఎంతవరకు విడుదల అవుతున్నాయి? ఒకవేళ బాహ్యశక్తులు కాల్పుల విరమణను భగ్నం చేస్తే పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అణుచర్చలతో సంబంధం, ఆంక్షలు, గల్ఫ్ దేశాల్లో నౌకాయానం, లెబనాన్ సరిహద్దుల్లో వివాదాస్పద ఘర్షణలు తదితర చిక్కుముడులు ఉన్నాయి. ఇలాంటి సంక్లిష్ట దౌత్యం అనేది తరచుగా ఏకాభిప్రాయంతో ప్రారంభం కాదు. బలహీనమైన ముసాయిదాయే మొదట తెరపైకి వస్తుంది. ఇరాన్‌అమెరికా శాంతిచర్చలు సిద్ధం కావడం వెనుక పాకిస్థాన్ మధ్యవర్తిత్వం ముఖ్యమైన పాత్ర వహించింది. అమెరికా ఇరాన్ ప్రత్యక్షంగా చర్చించుకునే అవకాశం లేనప్పుడు పాకిస్థాన్ ఇరు దేశాల మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించి శాంతి ఒప్పందాలకు, కాల్పుల విరమణకు పునాది వేసింది. దీనికి కారణం పాకిస్థాన్ విదేశాంగ, ఆర్థిక విధానాలు కానీ, నిర్ణయాలు కానీ సౌదీ అరేబియా, యుఎఇ మొదలైన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉంటాయి. దీనికి చైనా పరోక్షంగా మద్దతు ఇస్తుంటుంది. పాకిస్థాన్ సరిహద్దు ఇరాన్ దేశంతో అనుసంధానం కావడం కూడా ముఖ్య కారణమే. ఇవన్నీ పాకిస్థాన్ చర్చించడానికి, తన పరిచయాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఎలాంటి హడావిడి లేకుండా, బహిరంగ ప్రకటనలు చేయకుండా ఇతర దేశాలతో రహస్య సమాచార మార్పిడి చేయడమే కాక, సాధారణ దౌత్యసంబంధాల పరిమితి దాటి ప్రయత్నాలు సాగించింది. ఆయా దేశాల భద్రతా విభాగాలు, నిఘా వర్గాల సహకారాన్ని తీసుకుంది. ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించడం ద్వారా ప్రపంచ స్థాయిలో తన ప్రతిష్టను పెంచుకోవడానికి పాక్ ప్రయత్నించినప్పటికీ, శాంతిదూతగా గుర్తింపు పొందలేకపోయింది. దౌత్యపరమైన వ్యవహారాల్లో ప్రారంభంలో పాకిస్థాన్ పాత్ర ఉపయోగపడింది. దీనికంతటికీ చైనా వెనుకనుంచి మార్గదర్శకత్వం చేయడమే కీలకం. భారత్ మాత్రం ఈ కొత్త దౌత్యంలో ఎటువైపు మొగ్గకుండా సమతుల్యతను పాటించింది.

# నింగినంటిన బంగారం ధరలు

**ముంబయి :**

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.



# అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు

## ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి

## ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు

## దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు

## ఇది మేల్కొలుపు కావాలి :రఘురాం రాజన్

**బిజినెస్ డెస్క్ :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారీఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారీఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారీఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్ది ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్తితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. "ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది." అని ఆయన అన్నారు.

### రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారీఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

### వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళ్తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

### డైమాండ్ పాలిషర్ల ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28-30 శాతం పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ పరిశ్రమ ఆదాయం 28-30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

### బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఐపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఐపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఐపిసి హెచ్చరించింది.

### 6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సియల్ సంస్థ నొమురా విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

### ఉద్యోగాలపై ప్రభావం ఇలా

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఏజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# భారత్‌లో టెస్లాకు నిరాశ..!

**న్యూఢిల్లీ :**




అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350-500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.

# బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణీ మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.

అన్వేషనేత్రం

# ఎల్లారెడ్డిగూడెంలో శ్రీకృష్ణ నగర్ వెంచర్ ప్రారంభం



**నల్లగొండ, జూన్ 22 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలో హైవే సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ నగర్ గృహ నిర్మాణ వెంచర్‌ను సోమవారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, చెరువుగట్టు పుణ్యక్షేత్రానికి సమీపంలో, నల్గొండ పట్టణానికి అనుసంధానంగా ఈ వెంచర్‌ను అభివృద్ధి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నామని చెప్పారు. డీటీసీపీ ఆమోదం పొందిన లేఅవుట్‌లో 150 గజాల స్థలంతో పాటు 1,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన రెండు పడకగదుల ఆర్‌సీసీ గృహాన్ని రూ.36.50 లక్షలకు అందిస్తున్నట్లు వెల్లడించారు.

వాస్తు సూత్రాలకు అనుగుణంగా రూపొందించిన ఈ లేఅవుట్‌లో ప్రధాన ద్వారం వద్ద ఆకర్షణీయమైన తోరణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్గత రహదారులను సీసీ రోడ్లతో అభివృద్ధి చేయడంతో పాటు విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు, అవెన్యూ మొక్కల పెంపకం వంటి మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.

అదనంగా భూగర్భ మురుగునీటి వ్యవస్థ, ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా తాగునీటి సరఫరా, 24 గంటల సీసీటీవీ నిఘా, చిన్నారుల కోసం ప్రత్యేక పార్కు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రశాంత వాతావరణంలో అన్ని వసతులతో కూడిన గృహాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కూడా విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని, పరిమిత కాలం వరకు మాత్రమే ఈ ప్రత్యేక ఆఫర్ వర్తిస్తుందని బాలాజీ నాయక్ వెల్లడించారు. ఆసక్తి గల వారు ముందస్తుగా బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎలందుల లింగస్వామి, వెంచర్ భాగస్వాములు జల్ల గణేష్, కొంగరి సత్యనారాయణ, సుదర్శన్, పాండరి, అనంతరెడ్డి, గద్దర్ నరసన్న, సాగర్ల సైదులు, కొండూరు శంకర్, జనార్దన్ రెడ్డి, మందిర వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్పర్లు లేని అంగన్వాడీ కేంద్రాల టీచర్లపై అదనపు భారం మోపొద్దు -- ఏఐటీయూసీ డిమాండ్



**నల్లగొండ,జూన్ 22 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

హెల్పర్లు లేని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లకు బీఎల్‌ఓ (బూత్ లెవల్ ఆఫీసర్) విధులు అప్పగించడం వల్ల వారి పనిభారం మరింత పెరుగుతోందని, వెంటనే ఆ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు సోమవారం మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే అంగన్వాడీ టీచర్లు చిన్నారుల సంరక్షణ, పోషకాహార పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. హెల్పర్లు లేకపోవడంతో అన్ని పనులను టీచర్లే నిర్వహించాల్సి వస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా బీఎల్‌ఓ విధులు అప్పగించడం అన్యాయమని అన్నారు. హెల్పర్లు లేని కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, వారికి అప్పగించిన బీఎల్‌ఓ డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన సిబ్బందిని నియమించి, టీచర్లపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన నాయకులు, అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సలీం

**నల్గొండ, జూన్ 22 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, 2వ పీఆర్సీలో కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రంలోని మున్సిపల్ సంస్థలు, మున్సిపాలిటీల్లో సుమారు 65 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ శాశ్వతీకరణ, కనీస వేతనాలు, పదోన్నతులు అమలు కావడం లేదని సలీం అన్నారు. పలు మున్సిపాలిటీల్లో నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో



కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులకు డీఏ అమలు చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేల సాయం అందించాలని, ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు కాని కార్మికుల వివరాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించి కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు

# సత్వర న్యాయమే పోలీస్ శాఖ లక్ష్యం : ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, జూన్ 22 (అన్వేషనేత్రం ప్రతినిధి )**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 43 మంది బాధితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పెండింగ్ కేసులు, భూవివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అందిన వినతులపై సంబంధిత అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు.

# సూర్యాపేటలో ఏ లాయర్ మీదైనా ఈగ వాలినా సహించే ప్రసక్తి లేదు

**న్యాయవాదుల రక్షణ చట్టం చారిత్రాత్మకం**

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 22 (అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో న్యాయవాదుల రక్షణ చట్టం ఒక మైలురాయి అని, దీనిని పాస్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సూర్యాపేటలో న్యాయవాదులు పార్టీలకతీతంగా ముక్తకంఠంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మురిసెట్టి నివేదిత లక్షాది లు హాజరై మాట్లాడుతూ సాధారణంగా న్యాయవాదులు ఒక వర్కింగ్ డే రోజున ఇంత పెద్ద సంఖ్యలో హాజరు కావడం చాలా కష్టమని, కానీ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క న్యాయవాదికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఈ హామీని, అధికారంలోకి వచ్చిన తర్వాత తూచా తప్పకుండా అమలు చేసి చట్టాన్ని తీసుకురావడం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దేశంలోనే రాజస్థాన్, కర్ణాటక తర్వాత మూడోసారి తెలంగాణలోనే ఈ చట్టాన్ని తీసుకువచ్చారంటే, న్యాయవాదులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. న్యాయవ్యవస్థలో న్యాయవాదులు పిల్లర్ల వంటి వారని, పిల్లర్లు లేకపోతే ఏ బిల్డింగ్ నిలబడదన్నారు. గతంలో తన తండ్రి స్వర్గీయ దామోదర్ రెడ్డి గారు కూడా ఎల్లప్పుడూ న్యాయవాదుల పక్షాన నిలబడి పోరాటం చేశారని, ఏ సమస్య వచ్చినా న్యాయవాదులతో భుజం భుజం కలిపి నిలబడ్డారని గుర్తుచేసుకున్నారు. సూర్యాపేటలో ఒక పెద్ద కోర్టు భవన నిర్మాణం కోసం ఇప్పటికే 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అతి త్వరలోనే ఈ భవనానికి శంకుస్థాపన చేసి, ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కొత్త చట్టం అమలులో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, సూర్యాపేటలో ఏ లాయర్ మీదైనా ఈగ వాలినా సహించే ప్రసక్తి లేదని, ఎస్పీ, డీఎస్పీల సహకారంతో న్యాయవాదులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా తీసుకువెళ్లేందుకు ఇటీవల పార్లమెంట్ సభ్యులు కుందూరి రఘువీర్ రెడ్డి గారితో కూడా చర్చించానని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై ప్రస్తావించేందుకు సూర్యాపేట బార్ అసోసియేషన్ వారు ఒక సమగ్రమైన సమ్మరీ డ్రాఫ్ట్ సిద్ధం చేసి ఇవ్వాలని కోరారు.


ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నూక సుదర్శన్ రెడ్డి,ఉమాపతి, వైస్ చైర్మన్ షఫీవుల్లా, తల్లమళ్ళ హస్సేన్, బొమ్మగాని శ్రీనివాస్, వి.వి. రావు, టేకుపల్లి శ్రీనివాసరావు, మధుబాబు, దప్పు మల్లయ్య, బత్తిని వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం మరియు సమతుల్య జీవనానికి మార్గదర్శకమైన భారతీయ ప్రాచీన సంప్రదాయం యోగా.

ప్రపంచానికి భారతదేశం అందించిన ఈ అమూల్యమైన వరాన్ని ప్రతి రోజూ ఆచరిద్దాం. యోగాను సాధన చేద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు!







తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా...

స్వరాష్ట్ర సాధనకు సిద్ధాంత బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి...

ప్రజల ఆకాంక్షలను తన జీవిత లక్ష్యంగా మలుచుకుని తెలంగాణ కోసం నిరంతరం పోరాడిన త్యాగమూర్తి...

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.


# ధరల దెబ్బకు ప్రజల జీవనం దెబ్బతింటోంది -- ప్రజా సమస్యల పరిష్కారంపైనే కేంద్రం దృష్టి సారించాలి:శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ.

**హైదరాబాద్, జూన్ 22:**

దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్రవ్యోల్బణం కారణంగా మధ్యతరగతి, పేద కుటుంబాల పొదుపులు వేగంగా కరిగిపోతున్నాయని పేర్కొన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు, వంటగ్యాస్, విద్యుత్, విద్య మరియు వైద్య ఖర్చులు గణనీయంగా పెరగడంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, నిరుద్యోగం పెరగడం, ఆర్థిక అసమానతలు అధికమవడం వల్ల యువతలో నిరాశ, ఆందోళన పెరుగుతున్నాయని ఆమె తెలిపారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.దేశ అభివృద్ధి అంటే కేవలం గణాంకాల పెరుగుదల మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే నిజమైన అభివృద్ధి అని శ్రీమతి నిర్మల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల దైనందిన సమస్యలు, ధరల నియంత్రణ, ఉపాధి కల్పన, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, సామాన్య ప్రజల జీవితాలను సులభతరం చేసే నిర్ణయాలు తీసుకోవాలని ఆమె కోరారు.

-- శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ.





# చట్టం కోసం కాకుండా,మీ కుటుంబం కోసం,మీ ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పక ధరించండి.. నేనావత్ బాలు నాయక్ గారు




శాసనసభ్యులు-దేవరకొండ

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య తండాలో గ్రామ పంచాయతీ సర్పంచ్ రామావత్ రాజు నాయక్ గారు తండాలోని ద్విచక్ర వాహనదారుల సురక్షిత ప్రయాణం కోసం స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన హెల్మెట్ లను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.. హెల్మెట్ ధరించడం అనేది ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణకు అత్యంత కీలకం.రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో మరియు ప్రాణాలను కాపాడటంలో హెల్మెట్ ప్రధాన పాత్ర పోషిస్తుంది..

# "మెండే నరసమ్మ" గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..





చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మెండే వెంకటయ్య గారి తల్లి శ్రీమతి మెండే నరసమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మెండే నరసమ్మ గారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్రీను, తీదేడు మాజీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, (వీ) మల్లెపల్లి సర్పంచ్ ముద్దం మల్లేష్, గడియారం గౌరారం మాజీ ఎంపీటీసీ గుణమోని కొండల్ యాదవ్, ఉప సర్పంచ్ బాలమోని దేవయ్య, ఉజ్జిని రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా..!

గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి పొర పరీక్షా శిబిరాన్ని సందర్శించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రేడ్డి గారు తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు.

లిప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం






# రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగింది.. అవినీతికి కఠిన శిక్షలు తప్పనిసరి

**రిటైర్డ్ ఉద్యోగులకు పునర్నియామకాలు వద్దు -- రైతు భరోసాపై పునరాలోచన అవసరం**

**మీడియా చిట్‌చాట్‌లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**నల్గొండ, జూన్ 21 (ప్రతినిధి):**

రాజకీయ వ్యవస్థలో పెరుగుతున్న ధనబలం, అధికార యంత్రాంగంలో అవినీతి, ఎన్నికల ఖర్చులు, రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలు, రైతు భరోసా అమలు విధానంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్ కార్యక్రమంలో ఆయన సమకాలీన రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు.



దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో రాజకీయాల్లో పెరుగుతున్న డబ్బు ప్రభావం ఒకటని పేర్కొన్న ఆయన, గతంలో రాజకీయాల్లో సేవాభావం, సిద్ధాంతాలు, ప్రజల కోసం పనిచేసే తపన ప్రధానంగా ఉండేదని అన్నారు. గ్రామాల్లో పార్టీ జెండా మోసిన కార్యకర్తలు, ప్రజా సమస్యలపై పోరాడిన నాయకులే క్రమంగా ప్రజాప్రతినిధులుగా ఎదిగేవారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం రాజకీయాల స్వరూపం మారిపోయిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, భారీ ఆర్థిక వనరులు కలిగిన వ్యక్తులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొంటూ, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆరోగ్యకరమైన పరిణామం కాదన్నారు.

అవినీతి వ్యవస్థను లోపల నుంచి బలహీనపరుస్తోంది

ఇటీవలి కాలంలో అవినీతి నిరోధక శాఖ, ఇతర దర్యాప్తు సంస్థలు నిర్వహిస్తున్న దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, అక్రమ ఆస్తులు వెలుగులోకి వస్తున్న ఘటనలను ప్రస్తావించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, అధికార వ్యవస్థలో అవినీతి తీవ్ర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు.

"చిన్న స్థాయి ఉద్యోగుల వద్ద కూడా కోట్ల రూపాయల ఆస్తులు బయటపడుతున్నాయి. ప్రభుత్వానికి అధికారులపై పూర్తి స్థాయి అజమాయిషీ ఉందా లేదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి" అని అన్నారు.

అవినీతి కేసుల్లో పట్టుబడిన వారికి కేవలం కేసులు నమోదు చేయడం సరిపోదని, వేగవంతమైన విచారణతో పాటు కఠిన శిక్షలు అమలు చేయాలని ఆయన సూచించారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుందని పేర్కొన్నారు.

యువతకు అవకాశాలు కల్పించాలి

రిటైర్డ్ ఉద్యోగులకు మళ్లీ ప్రభుత్వ పదవులు ఇవ్వడాన్ని వ్యతిరేకించిన ఆయన, ప్రస్తుతం వేలాది మంది యువత ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారని గుర్తు చేశారు. పదవీ విరమణ చేసిన అధికారులను తిరిగి నియమించడం కంటే యువతకు అవకాశాలు కల్పించడం సమాజ భవిష్యత్తుకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న యువత ఆశలను దృష్టిలో ఉంచుకొని నియామక విధానాలు ఉండాలని ఆయన సూచించారు.

రైతు భరోసా నిజమైన రైతుకే అందాలి

రైతు భరోసా పథకం అమలుపై కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. సాగు చేయని భూములకు కాకుండా సేద్యయోగ్యమైన భూములకు, నిజంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే రైతు భరోసా అందేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడమేనని, అందుకోసం అర్హతల పరిశీలన మరింత పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

రాజకీయాల్లో సేవాభావం తిరిగి రావాలి

రాజకీయాలు సంపాదనకు మార్గంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా ఉండాలని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. డబ్బు, అధికారం, వ్యాపార ప్రయోజనాల కంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విలువల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, రాజకీయాల్లో పెరుగుతున్న ధనబలం, అధికార వ్యవస్థలో అవినీతి, యువత ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమ పథకాల అమలుపై మరోసారి విస్తృత చర్చకు దారితీశాయి.

# అందరికీ ఆహ్వానం

ఆడబిడ్డల ఆత్మవిశ్వాసానికి అండగా...
మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటగా...
తెలంగాణ ఇందిరా మహిళా శక్తి బిల్డింగ్ చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయం రేపు మన పట్టణంలో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారి అధ్వర్యంలో దనసరి సీతక్క చేతులమీదగా ఆవిష్కృతం కానుంది...
ఇది కేవలం ఒక భవనం కాదు...
మహిళా శక్తి సామర్థ్యాన్ని చాటే మహా వేదిక.
ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు...
మహిళల కలలకు రెక్కలు తొడిగే చారిత్రక ఘట్టం..
నాగర్‌కర్నూల్ పట్టణంలో ప్రతి మహిళా సంఘ సభ్యురాలు, ప్రతి ఆడబిడ్డ హాజరై విజయవంతం చేద్దాం...
రేపటి ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతానికి అందరం క్రుాషి చేద్దాం...
మీ
కొత్త శ్రీనివాసులు
డీసీసీ కార్యదర్శి,
నాగర్ కర్నూల్ జిల్లా






సిద్దిపేట అంటే మైనంపల్లి
మైనంపల్లి అంటే సిద్దిపేట

తేదీ:- 22-06-2026 రోజున సిద్దిపేట 20వ వార్డ్ లో ఉ" 11:00 గంటలకు ఎండి. రియాజ్ ,ఎండీ షాబోద్దీన్ ఆధ్వర్యంలో మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ (మీూూ) సౌజన్యంతో బోర్ వేయడం జరుగుతుంది అందరూ తప్పకుండా రాగలరు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు పాల్గొంటారు.

మీ... మైనంపల్లి టీం - సిద్దిపేట











RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!



భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు?" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు.దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా? మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా?" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు. 2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.






# డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ

మేజర్ లీగ్ 2026లో ఫాఫ్ డుప్లెసిస్ తొలి మ్యాచ్‌లోనే విధ్వంసం సృష్టించాడు. సియాటెల్ ఆర్కాస్‌తో జరిగిన మ్యాచ్‌లో టెక్సాస్ తరఫున ఆడిన డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ చేశాడు. 41 ఏళ్లలో 46 బంతుల్లో సెంచరీ చేసిన ఫాఫ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ మేజర్ లీగ్‌లో ఫాఫ్ 4 సెంచరీలతో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో సియాటెల్ ఓపెనర్ టిమ్ సైఫర్ట్ కూడా సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ ఘన విజయం సాధించింది.ఫాఫ్ డుప్లెసిస్ వావ్ అనిపించే ప్రదర్శన చేశాడు. 41 ఏళ్ల వయస్సులో కేవలం 46 బంతుల్లోనే సెంచరీ బాది తనలో ఇంకా సత్తా ఉంది అనిపించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ఎప్పుడో గుడ్ బై చెప్పిన డుప్లెసిస్.. టీ20 లీగ్‌లలో మాత్రం కొనసాగుతున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా CINEMA




# బాలకృష్ణ మూవీలో కాజల్ అగర్వాల్

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎన్‌డికె111' నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శుక్రవారం హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ-గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. 'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 'ఎన్‌బికె111'లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.



# పవర్‌ఫుల్ రోల్‌లో సమంత

మూడేళ్ల విరామం తర్వాత సమంత చేసిన సినిమా 'మా ఇంటి బంగారం'. దాంతో ఈ సినిమాపై అంచనాలు మొదట్నుంచీ భారీగానే ఉన్నాయి. పైగా 'ఓ బేబీ' తర్వాత నందినీరెడ్డి, సమంత కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినిమాపై ఆసక్తి జనాల్లో మెండుగానే ఉన్నది. ఈ సినిమాలో సమంత తొలిసారి యాక్షన్ రోల్ పోషించారు. ప్రచార చిత్రాలకూ, పాటలకు కూడా మంచి స్పందన రావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమ వివాహం చేసుకొని, ఓ సంప్రదాయ కుటుంబంలోకి పెద్ద కోడలుగా ఎంట్రీ ఇస్తుంది స్వర్ణ(సమంత). ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి అప్పటికే ఇంట్లో ఉన్న చిన్నకోడలు అనసూయ(శ్రీముఖి)తో పోలుస్తూ అంతా ఆమెను చూస్తుంటారు. అనసూయ ఇంటిని చక్కదిద్దటంలో దిట్ట. కానీ స్వర్ణకు మాత్రం ఆ ఇంటి విషయాలు ఏమీ తెలియవు. కానీ ఎలాగైనా పెద్ద కోడలుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెడుతుంది. దీనికి తన చిన్ననాటి స్నేహితురాలు ఆమెకు సహాయం చేస్తుంటుంది. ఈ విధంగా సరదాగా కథ సాగుతూవుంటుంది. మరోవైపు నక్సలైట్ ముసుగులో దుర్మార్గాలకు తెగబడే నీచుడైన గుల్షన్ దేవయ్య జైల్లో శిక్ష అనుభవిస్తుంటాడు. తనకు అనుచరుడి ద్వారా తన సహ నక్సలైట్ అయిన ఝాన్సీ ఆచూకీ తెలుస్తుంది. ఆ ఝాన్సీనే స్వర్ణగా పేరు మార్చుకొని బతుకుతున్నదని తెలుసుకున్న గుల్షన్ దేవయ్య, ఎలాగైనా ఝాన్సీని దక్కించుకునేందుకు జైలు నుంచి పారిపోయి వస్తాడు. ఝాన్సీ వేరే వ్యక్తిని పెళ్లాడిందని తెలుసుకొని రగిలిపోతాడు. ఎలాగైనా ఝాన్సీని, ఆమె కుటుంబాన్నీ నాశనం చేయాలనుకుంటాడు. మరి స్వర్ణ రూపంలో ఉన్న ఝాన్సీ తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నది? అసలు స్వర్ణలా ఝాన్సీ ఎందుకు మారింది? ఈ స్వర్ణ ఎవరు? ఆమె కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. కొంచెం రొటీన్ కథే అయినా 'మా ఇంటి బంగారం' విషయంలో కొత్తగా కనిపించిన విషయం ఏంటంటే.. ఇది లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ కావడమే. ఈ తరహా కథ ఓ హీరోయిన్ చేయడం మాత్రం కొత్తగా ఉన్నది. ఫస్టాఫ్ సినిమా చూస్తున్నంతసేపూ మహేశ్‌బాబు 'అతడు' సినిమా గుర్తొస్తుంది.



# సుమంత్ హీరోగా మహేంద్రగిరి వారాహి

అక్కినేని కంపౌండ్ నుంచి సుమంత్ హీరోగా, ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించే దర్శకుడు సంతోష్ జాగర్లపూడి కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. భక్తి, పురాతన నమ్మకాలు, సైన్స్ అండ్ మిస్టరీ చుట్టూ తిరిగే ఈ ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్ అఫీషియల్ టీజర్ విడుదలైన క్రమంలో సోషల్ మీడియాను ఊపేస్తూ, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. మహేంద్రగిరి కొండల బ్యాక్‌డ్రాప్‌లో, వరాహి మాత దివ్య శక్తి చుట్టూ అల్లిన కథతో ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా విడుదలైన టీజర్ ఆడియన్స్‌ను సరికొత్త లోకంలోకి తీసుకెళ్లింది. అక్కడ జరిగే కొన్ని అంతుచిక్కని సంఘటనలు, భూగర్భంలో దాగి ఉన్న రహస్యాలు, ప్రకృతి సృష్టించే వింతలు ఈ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఒక తెలియని గంభీరమైన వాతావరణాన్ని, హారర్ ఎలిమెంట్స్‌ని దర్శకుడు పర్‌ఫెక్ట్‌గా ఎలివేట్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉండటమే కాకుండా, సినిమా కథలో ఏదో ఒక పెద్ద రహస్యమే దాగి ఉందనే క్యూరియాసిటీని ప్రేక్షకుల్లో బలంగా నాటాయి. ఈ సినిమాకు ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ప్రాణంగా నిలిచింది. ఆధ్యాత్మిక శ్లోకాలతో పాటు, థ్రిల్లింగ్ సీన్లను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లేలా ఆయన మ్యూజిక్ అందించారు. ప్రతాప్ ఆర్. కృష్ణా సినిమాటోగ్రఫీ మైండ్ బ్లోయింగ్ అనిపించేలా ఉంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు అన్నపూర్ణ స్టూడియోస్ లో శరవేగంగా జరుగుతున్నాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434